క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

మేళ్లచెరువు : చింతలపాలెం మండలం నక్క గూడెం గ్రామానికి చెందిన బాణోతు నాగరాజు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. నాగరాజు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకంలో పాలసీ కలిగి ఉండడంతో మంజూరైన రూ. 2 లక్షల బీమా చెక్కును శుక్ర వారం మృతుడి భార్య జ్యోతికి కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ సోదానోత్ చంద్రు అందజే శారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సైదు లు, ఆఫీసర్ సుమన్, బాణోతు సుధాకర్ నాయక్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతి

మేళ్లచెరువు : గ్రామపంచాయతీ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు గత మూడు నెలల జీతాలు విడు దల చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, రూ.26 వేల వేతనం అందించాలని కోరారు. కార్యక్రమం లో వట్టిపు సైదులు, కార్మికులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలపై అవగాహన కల్పించాలి

నడిగూడెం : 2025– 26 వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవ గాహన కల్పించాలని తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లా డారు. సమావేశంలో ఎంపీడీఓ మల్సూర్ నాయక్, మండల ఇంచార్జి వ్యవసాయాధికారి ఎస్.పిచ్చయ్య, ఎంపీఓ విజయకుమారి, ఏపీ ఎం దుర్గాప్రసాద్, సహకార సంఘాల సీఈఓలు కిరణ్ కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

వారాహి అమ్మవారికి అభిషేకం



వారాహి అమ్మవారికి జలాభిషేకం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని శ్రీవిజయ దుర్గా ఆల యంలో ప్రతిష్ఠించనున్న వారాహి అమ్మవారికి శుక్రవారం జలాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. శనివారం ఉదయం వారాహి అమ్మవారిని ప్రతిష్ఠించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం చిన వెంకట్‌రెడ్డి తెలిపారు.

గ్రామాల వారీగా యూరియా పంపిణీ

మోతె : గ్రామాల వారీగా రైతులకు యూరియా పంపిణీ చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవ సాయ, పోలీస్, సహకార శాఖ అధికారులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీర్మానిం చారు. రైతులు తమ గ్రామాల వంతు వచ్చేవ రకు వేచి ఉండాలని మండల వ్యవసాయ అధి కారిని అరుణ కోరారు. ఏఎస్ఐ సత్యనారాయ ణ, సీఈఓలు అనంతరెడ్డి, దోసపాటి ఉపేంద ర్, ఏఈఓలు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు దాశరథి రామకృష్ణ మృతి



మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు దాశరథి రామకృష్ణ (74) శుక్రవారం మృతి చెం దారు. రామకృష్ణ మృత దేహాన్ని పలు పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పిం చిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి అమ రారపు పున్నయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, గ్రంథాలయ కమిటీ అధ్య క్షుడు బీవీ రామారావు, సీనియర్ నాయకులు మోదుగు రామిరెడ్డి, మాజీ ఎంటీసీ లాల్యా నాయక్, కోటిరెడ్డి, అహ్మద్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోతబత్తిని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

మోతె : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ శ్రీవాణి అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏసీడీ పీఓ సాయిగీత, సూపర్‌వైజర్ జ్యోతి, పద్మ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామం లో గల అంగన్‌వాడీ కేంద్రం– 3లో శుక్రవారం పోషణ మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. పిల్లలకు వెయ్యి రోజుల ఆహారం, పిల్ల ల ఎదుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్‌వాడీ టీచర్ చంద్రకళ వివరించారు. కేంద్రం హెల్పర్ జానకమ్మ ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యం

- భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

పాలకవీడు : పాలకవీడు మండలాన్ని అన్ని రం గాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని భారీ నీటిపారు దల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అలింగాపురం నుం చి రాఘవపురం వరకు మూడు కిలోమీటర్ల మేర సీఆర్ఆర్ నిధులు రూ.కోటితో చేపట్టబోయే మెటల్ రోడ్డు నిర్మాణానికి ఆయన శుక్రవారం అలింగాపు రంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికే సుమారు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కృష్ణా, మూసీ నదులపై సాగునీటి లిఫ్ట్ లు, రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్ ఉప కేంద్రాలు ఇలా అన్ని రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ నిధులతో గరిడేపల్లి మండలంలోని లక్ష్యాతండా నుంచి కాపుర్యాతండా వరకు రూ.60 లక్షలతో రోడ్డు, పాలకవీడు మండలం నుంచి బాజీతండా వరకు రూ.40 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు గుండ్లపహాడ్ నుంచి దేవ్లాతండా వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, మఠంపల్లి మండలం రఘునాథపాలెం నుంచి పెదవీడు వరకు రోడ్డుకు రూ.3 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండల కేంద్రం నుంచి బొజ్జగూడెం తండా వరకు రూ.2.30 కోట్లు, మోతె నుంచి గోల్‌తండా వరకు రూ.4 కోట్లు, నడిగూడెం మండలం రామాపురం నుంచి ఎక్లాస్‌ఖాన్‌పేట వరకు రూ.3.2 కోట్లు రోడ్ల నిర్మాణానికి మంజూరైనట్లు తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గిరిజన ప్రాం తాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.20.3 కోట్లు మంజూరయ్యాని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మె ల్సీ శంకర్‌నాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ వెంక టయ్య, తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్ష్మి, నాయకులు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, ఎస్ వి.సుబ్బారావు, మాళోతు మోతీలాల్, పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి, నరసింహారావు, తదిత రులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శనీయం

హుజూర్‌నగర్ : భూసంస్కరణల కోసం నాటి నైజాం ప్రభుత్వంపై వీరోచిత పోరాటం చేసిన వీర నారి చాకలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికీ ఆదర్శమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి కొనియాడారు. హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహాన్ని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మంత్రి ఉత్తమ్ ప్రారంభించి మాట్లాడారు. ఐలమ్మ జీవిత చరిత్ర విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టి ప్రభుత్వం ఐలమ్మకు గుర్తింపునిచ్చిందని తెలిపారు. అంతకుముందు హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గోవిందాపురంలో రూ.2 కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,



హుజూర్‌నగర్ : చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరించి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

ఏఎంసీ చైర్‌పర్సన్‌లు రాధిక అరుణ్‌కుమార్, విజయలక్ష్మీనరసింహారావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, నాయకులు సాముల శివారెడ్డి, ఈదుప్గంటి సుబ్బారావు, దొం గరి వెంకటేశ్వర్లు, శివరాం యాదవ్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అజీజ్‌పాషా, అరెర్ల శ్రీనివాసరెడ్డి, రాయల వెంకటేశ్వర్లు, బి.ధనమ్మ, సౌజన్య ధనుం జయ, ముక్కంటి, అమర్‌నాద్‌రెడ్డి, బి.గోవింద రావు, యోహాన్, సింగారపు సైదులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి ప్రధాన లక్ష్యం

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలం, పట్టణాభివృద్ధి ప్రధాన లక్ష్యమని మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ లోని జాన్‌పహాడ్ రోడ్డులో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.41.25 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటిం గ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపా లిటీలో అన్ని మౌలిక వసతుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, డీఈ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, ఏఈ స్వాతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చల కూరి ప్రకాష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షు లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నూకల సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరిపై దుర్గామాత దీవెనలు ఉండాలి

హుజూర్‌నగర్ : ప్రజలందరిపై శ్రీ దుర్గామాత దీవెన లు ఉండాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షిం చారు. హుజూర్‌నగర్‌లోని సాయిబాబా థియేటర్ రోడ్డులో దుర్గామాతకు గురువారం రాత్రి పూజలు చేశారు. మంత్రిని సత్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : గోవిందాపురంలో బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



పాలకవీడు : రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

మోతె ప్రజల కల సాకారం కానుంది

- ఎమ్మెల్యే పద్మావతి

మోతె : ఎత్తిపోతల పథకం నిర్మాణంతో ఎన్నో ఏళ్ల నుంచి పాలేరు జలాల కోసం ఎదురు చూస్తున్న మోతె మండల ప్రజల కల సాకారం కానుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. మోతె మం డలంలోని అన్నారిగూడెం– కరక్కాయలగూడెం వరకు 3.3 కోట్లతో చేపట్టబోయే బీటీ రోడ్డు నిర్మా ణ పనులకు శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మోతె మండలంలో రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం , సాగు నీటి సౌకర్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ, ఏఈ రంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, పుల్లారావు, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మామిడి వెంకటే శ్వర్లు, గుండ్ల లక్ష్మారెడ్డి, పులి ఈదయ్య, కార్యకర్త లు పాల్గొన్నారు.



అన్నారిగూడెంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- డీఐఈఓ భానునాయక్

నేరేడుచర్ల : విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు ప్రోత్సహిం చాలని డీఐఈఓ భానునాయక్ అన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్ర వారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వ హించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లా డారు. రాబోయే రోజుల్లో పరీక్ష ఫీజులు చెల్లిం చాలంటే ప్రతి విద్యార్థికి 70శాతం వరకు హాజరు శాతం తప్పనిసరి అన్నారు. అనంతరం గత వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమ తులు, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ సమా వేశంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటరమ ణ, అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, కేఎల్ఎన్ రావవు, వెంకన్న, ప్రణతి, శ్రీనివాసులు, నర్సింహాచారి, నరేందర్, అంజయ్య, గణేష్, సునిత, ప్రసాద్, వీరు నాయక్, వీరేష్, అపర్ణ, అన్వేష్, జానకిరాములు, సుకాంత్, జాన్, ఖాన్, దుర్గయ్య, బేగం, శ్రీను పాల్గొన్నారు.



విద్యార్థులకు మెమొంటోలు అందజేస్తున్న డీఐఈఓ భానునాయక్

ఘనంగా బతుకమ్మ సంబురాలు



హుజూర్‌నగర్ : బతుకమ్మలను తీసుకొస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



కోదాడ : పటేల్‌నగర్‌లో

హుజూర్‌నగర్ : పట్టణంలోని జూనియర్ కాలేజీలో శుక్రవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చి కళాశాల ప్రాంగణంలో ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని పటేల్‌నగర్‌లో బతు కమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి. ఆరో రోజు అలిగిన బతుకమ్మ వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. బతుకమ్మలను పేర్చి ఒకచోట చేర్చి ఆడిపాడారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే ఉత్తమ బోధన

కోదాడ : ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడిలేని ఉత్తమ బోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చదివించాలని కోదాడ కేఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవణారెడ్డి కోరారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం లో ఆయన మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు ఉచితం గా అందించడంలో పాటు సాయంత్రం స్టడీ అవర్స్ కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు, ఆర్. పిచ్చిరెడ్డి, యాదగిరి, బలభీమరావు, రమేష్, రాజే ష్, రత్నకుమారి వార్డెన్లు పద్మ, మమత, గీత తదిత రులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్

హుజూర్‌నగర్ : విద్యార్థుల పట్ల కళాశాలలో లెక్చరర్ల పాత్ర ఎంత ఉంటుందో ఇంటిదగ్గర తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ఉంటుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీను అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వ హించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఇందిరమ్మ, అధ్యాపకులు బ్రహ్మాచారి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారావు, నరసిం హరాజు, నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.



నడిగూడెం : పేరెంట్స్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయనాయక్

సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ కోరారు. శుక్రవారం కళాశాలలో నిర్వహిం చిన పేరెంట్స్, విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో విద్యార్థులను పోటీ పరీక్ష లకు నిత్యం సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమావే శంలో అధ్యాపకులు డాక్టర్.షేక్.జానిపాషా, కర్నాటి శ్రీధర్, బుస్సా మహేష్, కృష్ణ, నందిగామ ఈశ్వర్, కొల్లు శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, ఆర్.సుజాత, నాగరాజు, ఉపేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనాలు ప్రారంభం

మోతె : మోతె మండల పరిధిలోని అప్పన్నగూడెం , రావికుంటతండా, గోల్‌తండా, రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామల్లో ఉపాధిహామీ పథకం నిధుల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎం పీడీఓ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఆయా గ్రామాల్లో పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ, ఏఈ రంగారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పి.పుల్లా రావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.



మోతె : అప్పన్నగూడెం గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



కోదాడరూరల్ : కట్టకమ్మగూడెం రోడ్డులో కనకదుర్గ మండపం వద్ద కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



నడిగూడెం : రత్నవరంలోని హరిహర కళా క్షేత్రంలో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు



కోదాడ : బ్రహ్మంగారి గుడిలో పూజలో పాల్గొన్న భక్తులు



నేరేడుచర్ల : శ్రీకనకదుర్గ ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



చిలుకూరు : చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీఓ, నాయకులు

కోదాడ : తెలంగాణ ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయ ణ అన్నారు. శుక్రవారం ఐలమ్మ జయంతిని పుర స్కరించుకొని కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్నేని బాబు, పారా సీతయ్య, పిల్లుట్ల శ్రీను, నూనె సులోచన, చింతా బాబు, సట్టు నాగేశ్వరరావు, పాలూరి సత్య నారాయణ, సత్యబాబు, గోవిందరావు, రజక సం ఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నేరేడుచర్ల : పట్టణంలో వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలు సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు రాపో లు నవీన్, బోడ్డుపల్లి సుందరయ్య, చిలకరాజు శ్రీను, నాగేందర్, మార్కెండేయ, వెంకట్, శోభ, శ్రీనివాస్, భరత్, ఉపేందర్, అజయ్, వెంకటయ్య, దుర్గయ్య, రమేష్, మల్లయ్య, సైదులు ఉన్నారు.

ఆచార్యులగూడెంలో..

చిలుకూరు : మండలంలోని ఆచార్యులగూడెం గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 130వ జయంతిని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామారావు, ఆలోచన ఫౌండేషన్ చైర్మన్ ములుగూరి నాగరాజు, రజక సంఘం అధ్యక్షుడు పారెల్లి మహేష్, మైలార్ శెట్టి ఎలమందయ్య, మాజీ ప్రజాప్రతినిధులు ముసి లక్ష్మీనారాయణ, సారెడ్డి నర్సిరెడ్డి, కాకి సీత రామయ్య, కృష్ణయ్య, వీరయ్య, శ్రీనివాస్, భిక్షం, రాములు, లింగయ్య, ఆర్‌పీలు, గ్రామపెద్దలు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..

పెదవీడులో..

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామ పం చాయతీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్గి సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ ఖరీమ్, తెల్లబాటి శ్రీనివాస్‌గౌడ్, వహాబ్, మదార్‌సాబ్, అయోధ్య, అయ్యప్ప, పంచాయతీ కార్యదర్శి జైసన్‌రాజు, రజక సంఘం నాయకులు దుగ్గి రంగయ్య, నల్లగం తుల సోమశేఖర్, గోపి, ఇంటి రవి, గ్రామ పం చాయతీ సిబ్బందిచ తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో..

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సం ఘం మండల అధ్యక్షుడు తంగెళ్ల నాగేశ్వరరావు, నాయకులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, తంగెళ్ల యాదగిరి, సాంభశివరావు, తంగెళ్ల వెంకన్న, శివ, మంగయ్య, నాగరాజు, సందీప్, ముస్కు సురేష్, నరేష్, గరిడేపల్లి బుచ్చిబాబు, కొమరాజు శివ, గుం టిపల్లి పవన్, చింతల బుచ్చయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మూసీ పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పాలకవీడు : మండల పరిధిలోని మూసీ నదికి వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, పరీవాహక గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆర్.కోటేష్ సూచించారు. శుక్రవారం మండలంలోని శూన్యపహాడ్ మూసీ నదిపై గల బ్రిడ్జి వద్ద ప్రయాణికులు, ప్రజలను అప్రమత్తం చేశారు. బారీకేడ్లు ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువన ఉన్న మూసీ ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉందని మూసీకి వరద ఉధృతి పెరుగు తుందని అన్నారు. అత్యవసరమైతే ప్రజలు 100కు కాల్ చేయాలని తెలిపారు.

విశ్వకర్మ యోజన కిట్ల పంపిణీ

నేరేడుచర్ల : పట్టణంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పొందిన లబ్ధిదారులకు మంజూరైన కిట్లను శుక్రవారం బీజేపీ పట్టణ అధ్య క్షుడు కొణతం నాగిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గంధం శావయ్య, తాళ్ల నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఇరువురి మధ్య ఘర్షణ.. ఒకరికి గాయాలు

నడిగూడెం : మండలంలోని నారాయణపురంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్ష ణలో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ గందమళ్ల అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపురంలో రోడ్డు విస్తరణ విషయంలో గురు వారం గ్రామానికి చెందిన మంచికంటి వెంకటరెడ్డి, అట్లూరి నాగేందర్‌రెడ్డిలు ఘర్షణ పడ్డారు. దీంతో వెంకటరెడ్డికి గాయాలపాలయ్యాడు. బాధితుడి భార్య యల్లమ్మ దేవి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

యోగాతో సుఖ ప్రసవం

హుజూర్‌నగర్ : సుఖ ప్రసవానికి యోగా ఉపకరిస్తుందని ఆయుష్ యోగా శిక్ష కుడు బేతం రామాంజి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా హాస్పి టల్‌లో మహిళలకు యోగాపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో యోగా ఆసనాలు, ప్రాణాయామం చేయించారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది, గర్భిణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.